# జ్యోతిష్య విజ్ఞాన్

ఆన్‌లైన్ జ్యోతిష్య మాస పత్రిక – జనవరి, 2023

సంపుటి – 2 సంచిక – 1

వేదిక్ జ్యోతిష్యం – కె.పి జ్యోతిష్యం – నాడీ జ్యోతిష్యం – వాస్తు జ్యోతిష్యం

## రూలింగ్ ప్లానెట్స్

## Ruling Planets

## వార్షిక రాశి ఫలాలు - 2023

2023

HAVE A PROSPEROUS NEW YEAR

*Aryan Astrology Research Centre*

www.aryanastrologyresearchcentre.com



జ్యోతిష్య విజ్ఞాన్ పాఠక
మహాశయులందరికీ

# మకర సంక్రాంతి
# 2023
# శుభాకాంక్షలు

ప్రారంభించిన మొదటి ఆరు
నెలలోనే చందాదారుల మద్దతు,
అలాగే పాఠక మహాశయుల
ప్రోత్సాహం లభించినందుకు

## ధన్యవాదములు 🙏

గత సంచిక మాస పత్రిక కోసం ఇక్కడ
ఇవ్వబడిన లింక్ మీద క్లిక్ చేసి డౌన్లోడ్
చేసుకోగలరు
https://nsteluguastrology.com/telugu-astrology-monthly-magazine/

CVL AKSHARA FOUNDATION
www.cvlakshara.com



**Published by :**

**NARASIMHA SWAMY**

Founder – CVL Akshara Foundation
Professional Vedic & KP Astrologer and
Numerologist, Astro – Numerology Vastu
Professional KP & Nadi Astrology Teacher

Plot No : 16, Vasanth Vihar Colony
Zaheerabad – 502220, Sangareddy Dist – TS

**Wattsapp / Cell :**
**9652 47 5566**

To Inquirie by Email: cvl.akshara@gmail.com

♈ ♉ ♊ ♋ ♌ ♍ ♎ ♏ ♐ ♑ ♒ ♓

# జ్యోతిష్య విజ్ఞాన్

ఆన్‌లైన్ ఉచిత జ్యోతిష్య మాస పత్రిక

జ్యోతిష్య శాస్త్ర సలహాదారులు

SUBSCRIBE

NS Telugu Astrology

www.youtube.com/nsteluguastrology



**S V RAMANA RAO**

KP Astrologer & Astrology Advisor

**Cell : 98489 11422**



**M. SESHA RAO**

Vedic & KP Astrologer - Astrology Advisor

Uppal – Hyderabad

**Cell : 99088 44258**



**Shanth Kumar Swamy**

Vedic & KP Astrologer

Astrology Advisor

Mahabubnagar

**Cell : 90101 13000**



**P S SURYACHANDRA RAO**

KP Astrologer & Astrology Advisor

Flat No : 506, Kohinoor Apartment, Rajahmundry

Cell : 98491 86039



**CH. SAMBA SIVA RAO**

KP Astrologer & Astrology Advisor

**Cell : 92477 56044**

Email : ssrao1805@gmail.com



CH RAMALINGESWARA SARMA

KP & Vedic Astrologer & Astrology Advisor

**Cell : 94943 37186**

ARYAN®
ASTROLOGY RESEARCH CENTRE
www.aryanastrologyresearchcentre.com

NS TELUGU ASTROLOGY
VEDIC ASTROLOGY - KP ASTROLOGY - NUMEROLOGY
www.nsteluguastrology.com

## గమనిక

- జ్యోతిష్య వ్యాసాలను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు ప్రచురణకర్తకు ఉంది.
- కథనం ప్రచురించబడితే పారితోషికం చెల్లించబడదు
- ప్రచురణకర్త నిర్ణయం అంతిమమైనది మరియు సవాలు చేయదగినది కాదు.
- జ్యోతిష్య వ్యాసం / కథనం జ్యోతిష్య విజ్ఞాన్ మాస పత్రికలో ప్రచురించబడిన తర్వాత అది ప్రచురణకర్త యొక్క ఆస్తి అవుతుంది. అన్ని కాపీరైట్లు చట్టం ద్వారా నిర్వహించబడుతాయి.
- జ్యోతిష్య వ్యాసాలను సవరించే హక్కు ప్రచురణకర్తకు ఉంది.
- జ్యోతిష్య వ్యాసాలు ఈమెయిల్ ద్వారా పంపించాలి. అలాగే మీ పూర్తి వివరాలు కూడా పంపించాలి.
  Email: cvl.akshara@gmail.com
- గత సంచిక మాస పత్రిక కోసం ఇక్కడ ఇవ్వబడిన లింక్ మీద క్లిక్ చేసి డౌన్లోడ్ చేసుకోగలరు
  https://nsteluguastrology.com/telugu-astrology-monthly-magazine/


పూర్తి వివరాలకు
**నరసింహస్వామి**
వేదిక్, కే పి. ఆస్ట్రోలజర్ – న్యూమరాలజిస్ట్
ఆస్ట్రో - న్యూమరాలజీ వాస్తు, కే పి & నాడి ఆస్ట్రాలజీ టీచర్
9652 47 5566


# విషయసూచిక


- **జ్యోతిష్య ప్రశ్నలు – సమాధానాలు**
  **నరసింహ స్వామి** - 06
- **వేదిక్ జ్యోతిష్యం**
  1. 2వ భావం
  ప్రమీల దేవి - 09
  2. వార్షిక రాశి ఫలాలు - 2023
  నరసింహ స్వామి - 13
- **కేపీ జ్యోతిష్యం**
  3. విదేశీ నివాసితో వివాహం
  శివ ప్రసాద్ - 40
  4. రూలింగ్ ప్లానెట్స్
  నరసింహ స్వామి - 43
- **మాస ఫలాలు & పంచాంగం**
  4.జనవరి 2023 - ద్వాదశ రాశులు మాసఫలాలు
  నరసింహ స్వామి - 48
  5. జనవరి 1, 2022 - జనవరి 31, 2022
  KP Astro 4.6 - 55

## కవర్ స్టోరీ

**రూలింగ్ ప్లానెట్స్ - 18**

**వార్షిక రాశి ఫలాలు – 2023 - 22**


## గమనిక

జ్యోతిష్య విజ్ఞాన్ మాస పత్రికలో ప్రచురణ కోసం సమర్పించిన జ్యోతిష్య వ్యాసాలు ఇంతకు ముందు ఏ జ్యోతిష్య పత్రికలోనూ ప్రచురించబడలేదని కాపీ చేయలేదని రచయిత రాతపూర్వకంగా ధృవీకరిస్తే ప్రచురించబడుతుంది.

జ్యోతిష్య విజ్ఞాన్ మాస పత్రిక కాకుండా ఇతరులు ప్రచారం చేసే ప్రకటనలకు ప్రచురణకర్తకు ఎటువంటి బాధ్యత వహించరు.

# SREE LAKSHMI GANAPATHI NITYAGNIHOTHRA PEETHAM

## HYDERABAD





### SHIVA PANCHAKSHARI MAHA YAGNAM

With the divine blessings,
devotionally announces the conduct of
"Shiva Panchakshari Maha Yagnam"
Starting From 26th October 2022
(first Day Of Kartheeka Maasam)
To 9th April, 2024 { Ugadi-telugu New Year}
For 540 days for the welfare of the mankind,
during the last 3 years, we conducted
at our peetham One Lakh Gayathri Yagnam
Four Lakh Sree Lakshmi Ganapathi Yagnam
Ten Lakh Astakshari Yagnam
Maha Mrutyunjaya Yagnam
For the well being of about 100 covid sufferers

We invite for your participation in the above yagnam

**Sesha Rao Mangalampalli**

(jyothishya Ratna, Jaathka Ratna)

Centre For Vedic Astrology , Horary K.P. Astrology, Naadi Astrology, Numerology & Vaastu

# 1-78/29, Green Lands Colony, Street No.2, Medipally, Hyderabad.

**Cell : 9908844258, 9885711235**

ASTROLOGY SERVICES



ARYAN®
ASTROLOGY RESEARCH CENTRE

## Advanced Predictive Numerology Course

### 10 Live Zoom Classes

**NARASIMHA SWAMY**

Professional Vedic & KP Astrologer and Numerologist, Astro – Numerology Vastu Professional KP & Nadi Astrology

Cell / Wattsapp
**9652 47 5566**

**Course Details**

- Name Correction
  Good & Bad Names
- Numerology Vastu
  Relationship with wife & Husband and Family Members
  Vastu Dosh and Remedies
  Financial Statas & Remedies
  Marriage Compability

**Fee 5500/-**

- Medical Numerology
  Diseases & Remedies
- Monthly Predictions
  Solar Month Concept

100 % Prediction Guaranteed Rules

## Video Recording – Certificate Course

# జ్యోతిష్య ప్రశ్నలు – సమాధానాలు



BY: NARASIMHA SWAMY
Cell : 9652 47 5566

**Narasimha Swamy**
Professional Astrologer and Astrology Teacher. Vedic & Nadi and KP Astrologer Zaheerabad - Near Hyderabad.

I have been practicing Vedic, KP and Nadi Astrology along with Numerology since 2009. Also, I have taken Astrology as my main profession since 2014.

In 2021, I established the Aryan Astrology Research Centre and devoted myself to doing research on the subject of astrology. Currently teaching KP & Nadi Astrology classes online.

**Details of the Astrology Course We Offer**

- Advanced Predictive KP Astrology Course
- Predictive Bhrigu Nandi Astrology
- Advanced Numerology Course
- Birth Time Rectification Course

ఇక్కడ జ్యోతిష్య ప్రశ్నలు - సమాధానాలు టెలిగ్రామ్ గ్రూపు లింక్ ఇవ్వడం జరిగింది. జ్యోతిష్యం మీద ఆసక్తి ఉన్నవారు ఈ గ్రూపులో జాయిన్ అవ్వండి. జ్యోతిష్య మాస పత్రిక గురించి మీ యొక్క సలహాలు ఇవ్వగలరు. అలాగే జ్యోతిష్య ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరుగుతుంది. ఇందులోనుండి ఉత్తమమైన జ్యోతిష్య ప్రశ్నలు - సమాధానాలు మాస పత్రికలో ఇవ్వడం జరుగుతుంది.
HTTPS://T.ME/+CLZGDTJZJ6K3YZE1

**ప్రశ్న 1: ధన యోగములు గురించి వివరించగలరు. ఈ ధన యోగముల ఫలితాలు ఎప్పుడు ఉంటాయి? విశ్వనాథ శర్మ - హైదరాబాద్**

**సమాధానం – ధన యోగములు - రాశి చక్రంలో ప్రధానంగా 5 ధన యోగములు ఉంటాయి.**

1. **లక్ష్మి యోగము**
2. **కుబేర యోగము**
3. **అపర కుబేర యోగము**
4. **భాగ్య యోగము**
5. **జయ యోగము**

**లక్ష్మి యోగము –**

- రాశి చక్రంలో బుధ, శుక్ర, గ్రహాల కలయిక లక్ష్మి యోగము తెలియజేస్తుంది. ఈ రెండు గ్రహాలకు ఒకరికొకరికి సిగ్నిఫికేషన్స్ ఉండాలి.
- అలాగే ఈ బుధ, శుక్ర గ్రహాలకు 1,2 లేదా 9,10 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె లక్ష్మి యోగము 100% వర్తిస్తుంది.

**కుబేర యోగము –**

- రాశి చక్రంలో బుధ, శుక్ర, రాహు గ్రహాల కలయిక కుబేర యోగము తెలియజేస్తుంది. ఈ మూడు గ్రహాలకు ఒకరికొకరికి సిగ్నిఫికేషన్స్ ఉండాలి.

- అలాగే ఈ మూడు గ్రహాలకు 1,2 లేదా 9,10 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ కుబేర యోగము 100% వర్తిస్తుంది.

### అపర కుబేర యోగము –

- రాశి చక్రంలో బుధ, గురు, శుక్ర, రాహు గ్రహాల కలయిక అపర కుబేర యోగము తెలియజేస్తుంది. ఈ నాలుగు గ్రహాలకు ఒకరికొకరికి సిగ్నిఫికేషన్స్ ఉండాలి.
- అలాగే ఈ నాలుగు గ్రహాలకు 1,2 లేదా 9,10 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ అపర కుబేర యోగము 100% వర్తిస్తుంది.

### భాగ్య యోగము –

- రాశి చక్రంలో 1, 3, 9 స్థానాధిపతుల కలయిక లేదా నక్షత్రాధిపతుల కలయిక భాగ్యయోగము తెలియజేస్తుంది. ఈ గ్రహాలకు ఒకరికొకరికి సిగ్నిఫికేషన్స్ ఉండాలి.
- అలాగే ఈ నాలుగు గ్రహాలకు 9,10 లేదా 9,11 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ భ్యాగ యోగము 100% వర్తిస్తుంది.

### జయ యోగము –

- రాశి చక్రంలో 2, 6, 10, 11 స్థానాధిపతుల కలయిక లేదా నక్షత్రాధిపతుల కలయిక జయ యోగము తెలియజేస్తుంది. ఈ గ్రహాలకు ఒకరికొకరికి సిగ్నిఫికేషన్స్ ఉండాలి.
- అలాగే ఈ నాలుగు గ్రహాలకు 3, 4 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ జయ యోగము 100% వర్తిస్తుంది.

CVL AKSHARA FOUNDATION

### ఈ ధన యోగములు ఏ వయస్సులో అనుభవిస్తారు ?

- జాతకుడు / జాతకురాలి రాశి చక్రంలో చంద్ర, గురు గ్రహాలకు బలంగా సిగ్నిఫికేషన్స్ ఉండాలి. అలాగే 3వ స్థానాధిపతి మరియు 11వ స్థానాధిపతి బలంగా అనాలి. అప్పడు వారికి 25 సంవత్సరాల నుండి ఈ యోగములు పలిస్తాయి.
- ఒకవేళ రాశి చక్రంలో చంద్ర, శని గ్రహాలకు బలంగా సిగ్నిఫికేషన్స్ ఉంటె 40 సంవత్సరాలనుండి ఈ యోగములు పలిస్తాయి.

**ప్రశ్న 2:** గురూజీ మీరు జ్యోతిష్య పాఠాలు చెబుతున్నప్పుడు గ్రహ కారకత్వాలు మరియు భావ కారకత్వాలు తెలిస్తే KP పద్ధతిలో ప్రిడిక్షన్ ఇవ్వడం చాలా సులభంగా ఉంటుందని చెప్పారు. KP పద్ధతిలో వీటిని ఎలా చూడాలో వివరించగలరు ? **అరుణ దేవి - హైదరాబాద్**

**సమాధానం –** ఉదాహరణకు సింహ లగ్నం తీసుకుందాం. గురు గ్రహం 4వ స్థానం వృశ్చిక రాశిలో బుధ గ్రహానికి చెందిన జేష్ఠ నక్షత్రంలో స్థితి అనుకుందాం.

ఇక్కడ సింహ లగ్నానికి బుధ గ్రహం 2, 11 స్థానాలకు అధిపతి అవుతాడు. కావున KP పద్ధతిలో గురు గ్రహం 2, 11 స్థానాలలో బలంగా ఉన్నాడని అర్థం చేసుకోగలరు.

అలాగే ఈ బుధ గ్రహం 9వ స్థానం మేష రాశిలో స్థితి అనుకుందాం. అప్పుడు గురు గ్రహం 9వ స్థానానికి స్ట్రాంగ్ సిగ్నిఫికేటర్ అవుతాడు. కావున గురు గ్రహం 9వ భావం యొక్క కారకత్వాలకు సంబంధించిన ఫలితాలను ఇస్తాడు.

అలాగే గురు గ్రహం 9వ భావానికి దూరపు ప్రయాణాలు, తీర్థయాత్రలు, ఆధ్యాత్మిక సంబంధిత వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అలాగే అదృష్టాలు విషయాలకు కారకత్వం వహిస్తాడు. కావున గురు గ్రహం ఈ ఫలితాలను ఎక్కువగా ఇస్తాడు.

★★★★★

ARYAN®
ASTROLOGY RESEARCH CENTRE

కేపీ జ్యోతిష్యశాస్త్ర తరగతులు
KP Astrology Classes
ఆన్లైన్ జూమ్ తరగతులు - Online Zoom Classes

జ్యోతిష్యశాస్త్ర తరగతులు – ప్రతి వారం - 2 గంటలు
ఈ తరగతులు 15 వారలు ఉంటాయి. ప్రతి వారం 100/. ప్రతి వారం ఒక టాపిక్ తీసుకుని క్లాస్ చెప్పడం

Fee – 100/-
Google / Phone Pay Number –
95424 77903

100% ప్రిడిక్షన్ గ్యారెంటీ రూల్స్ ★ క్లాస్ వీడియో రికార్డింగ్ ★ సర్టిఫికెట్

Course Details
1. KP Basic Astrology Rules – Ruling Planets
2. Learn Nakshatras/ Stars – Predictive Rules
3. Strong Significators of 12 houses – Timing of event Rules
4. Marriage – Divorce, 2nd Marriage, Love Marriage
5. Kids Astrology

ఇక్కడ ఇవ్వబడిన లింక్ మీద క్లిక్ చేయండి లేదా వాట్సాప్ / కాల్ చేయండి

https://nsteluguastrology.com/astrology-classess/

పూర్తి వివరాలకు - Wattsapp / Cell : 9652 47 5566

# 2వ భావం

## జ్యోతిష్య పరిశోధన నియమాలు

| Prameela Devi
Aryan Astrology Research Centre – Research Student

### 2వ భావం

- ఇది ప్రధానంగా ధన సంపాదన, కుటుంబం గురించి తెలియజేస్తుంది.
- సంపద, ఐశ్వర్యం, వ్యాపారం, బంగారు నగలు
- విద్య, ప్రసంగం, నాలుక, స్థిర స్వభావం, నిజాయితీ, స్నేహం & స్నేహితులు, ఊహించని సహాయాలు, మంచి ప్రవర్తన
- ఆహారం, కుడి కన్ను
- మానవ శరీరంలో ఇది ముఖం సూచిస్తుంది

CVL AKSHARA FOUNDATION

కావున ఇప్పుడు ఈ జ్యోతిష్య విశ్లేషణ పద్ధతిలో ధన సంపాదన గురించి తెలుసుకుందాం

### ఈ ఫలితాలు ఎలా చూడాలి?

1. ధన సంపాదనకు - 2, 6, 10 మరియు 11 స్థానాలను పరిగణలోకి తీసుకోవాలి. అలాగే కారక గ్రహం గురు గ్రహాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలి. 5, 8, 12 స్థానాలు ప్రతికూల భావాలు
2. 2వ భావానికి 9/10 భావాధిపతులు మరియు సూర్య గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటే - తండ్రి వారసత్వ ఆస్తి
3. 2వ భావానికి 4వ భావాధిపతి మరియు చంద్ర గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటే - తల్లి వారసత్వ ఆస్తి
4. 2వ భావానికి 5వ భావాధిపతి మరియు గురు గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటే - పుత్రుడికి ధన సంపాదన బాగుంటుంది
5. 2వ భావానికి 7/8 భావాధిపతులు మరియు కుజ/శుక్ర గ్రహాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటే - భార్య / భర్త ఆస్తి

**గమనిక :** ఈ భావాలు రాహు, కేతు గ్రహాల ప్రభావంలో ఉండకూడదు. బుధ, గురు, శుక్ర గ్రహల కలయికతో మాత్రమేరాహు గ్రహం వస్తే ఫలితాలు బాగుంటాయి. నక్షత్రాధిపతులను కూడా పరిగణలోకి తీసుకోవాలి.

ARYAN®
ASTROLOGY RESEARCH CENTRE

Our Online Courses

- Advanced KP Predictive Astrology
- Advanced Brugu Nandi Nadi Astrology
- Advanced Numerology Course
- Numerology Vastu
- Medical Numerology
- Language – Telugu / English

100 % Accurate Predictive Rules

Cell / Wattsapp

9652 47 5566

## Example Chart :

**DOB : July 11, 1989**
**TOB : 08:14 PM**
**POB : Hyderabad**

| | | | |
|---|---|---|---|
| III 27:50:30 | Fo 23:46:22<br>IV 27:45:42 | V 23:53:35 | Ju 02:14:35<br>Me 17:40:21<br>VI 19:10:59<br>Su 25:38:50 |
| II 23:11:26<br>Ra 04:01:18 | Name: 2nd HOUSE<br>Date: Jul 11, 1989<br>Time: 08:14:00 PM | | VII 17:12:55<br>Ve 21:19:37<br>Ma 21:58:36 |
| I 17:12:55 | Latitude: 17° 22' 0" North<br>Longitude: 78° 28' 0" East | | Ke 04:01:18<br>VIII 23:11:26 |
| XII 19:10:59<br>Sa[R] 16:20:04 | XI 23:53:35 | X 27:45:42<br>Mo 02:12:17 | IX 27:50:30 |

| Cusp | Star(Pada) | Sgl | Stl | Sbl |
|---|---|---|---|---|
| 1 | Sravana(3) | Sa | Mo | Sa |
| 2 | P.Bhadra(1) | Sa | Ju | Sa |
| 3 | Revati(4) | Ju | Me | Ju |
| 4 | Krittika(1) | Ma | Su | Mo |
| 5 | Mrigasira(1) | Ve | Ma | Ma |
| 6 | Aridra(4) | Me | Ra | Mo |
| 7 | Ashlesha(1) | Mo | Me | Me |
| 8 | P.Phalguni(3) | Su | Ve | Sa |
| 9 | Chitra(2) | Me | Ma | Ju |
| 10 | Visakha(3) | Ve | Ju | Ve |
| 11 | Jyeshta(3) | Ma | Me | Ma |
| 12 | P.Ashada(2) | Ju | Ve | Ra |

| Planet | Star(Pada) | Sgl | Stl | Sbl |
|---|---|---|---|---|
| Su | Punarvasu(2) | Me | Ju | Me |
| Mo | Chitra(3) | Ve | Ma | Ke |
| Ma | Ashlesha(2) | Mo | Me | Su |
| Me | Aridra(4) | Me | Ra | Su |
| Ju | Mrigasira(3) | Me | Ma | Ke |
| Ve | Ashlesha(2) | Mo | Me | Ve |
| Sa[R] | P.Ashada(1) | Ju | Ve | Mo |
| Ra | Dhanishta(4) | Sa | Ma | Ve |
| Ke | Magha(2) | Su | Ke | Mo |
| Fo | Bharani(4) | Ma | Ve | Sa |

## విశ్లేషణ పద్ధతి

- **2వ భావం : కుంభ రాశి**
  **అధిపతి - శని గ్రహం**
  **2వ భావం 23:11:26 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి గురు గ్రహం**

- **4వ భావం : మేష రాశి**
  **అధిపతి - కుజ గ్రహం**
  **4వ భావం 27:45:42 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి సూర్య గ్రహం**

- **5వ భావం : వృషభ రాశి**
  **అధిపతి - శుక్ర గ్రహం**
  **5వ భావం 23:53:35 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి కుజ గ్రహం**

- **7వ భావం : కర్కాటక రాశి**
  **అధిపతి - చంద్ర గ్రహం**
  **12వ భావం 17:12:55 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి బుధ గ్రహం**

- **8వ భావం : సింహ రాశి**
  **అధిపతి - సూర్య గ్రహం**
  **8వ భావం 23:11:26 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి శుక్ర గ్రహం**

- **9వ భావం : కన్యారాశి**
  **అధిపతి - బుధ గ్రహం**
  **8వ భావం 27:50:30 డిగ్రీలలో ఉంది.**
  **కావున నక్షత్రాధిపతి కుజ గ్రహం**

- 10వ భావం : తులా రాశి
  అధిపతి - శుక్ర గ్రహం
  8వ భావం 27:45:42 డిగ్రీలలో ఉంది. కావున
  నక్షత్రాధిపతి గురు గ్రహం

## పైన ఇవ్వబడిన రూల్స్ ను పరిగణలోకి తీసుకుంటే –

- 2వ భావాధిపతి శని గ్రహం - 12వ స్థానంలో 16:20:04 డిగ్రీలలో స్థితి.
- అలాగే 2వ భావం 23:11:26 డిగ్రీలలో ఉంది. కావున నక్షత్రాధిపతి గురు గ్రహం. ఈ గురు గ్రహం 6వ స్థానం మిథున రాశిలో స్థితి అయినప్పటికీ, 5వ స్థానంలో స్థితి అని అర్థం చేసుకోగలరు.
- గురు గ్రహం 02:14:35 డిగ్రీలలో ఉన్నాడు. అంటే గురు గ్రహం బాల్యావస్థలో ఉన్నాడు. భావ రాశి చక్రం ప్రకారం 5వ స్థానంలో స్థితి అయ్యాడు. అంటే కారక గ్రహం గురు గ్రహం బలహీనంగా ఉన్నాడని అర్థం చేసుకోగలరు.
- రాహు గ్రహం 2వ స్థానం కుంభ రాశిలో 04:01:18 డిగ్రీలలో ఉన్నాడు. కావున 2వ భావం యొక్క ప్రభావంలో లేడు.
- గురు గ్రహం యొక్క 9వ దృష్టి రాహు గ్రహం మీద ఉంది. ఈ దృష్టి 5డిగ్రీల లోపు ఉంది. కావున గురు గ్రహం రాహు గ్రహం యొక్క ప్రభావంలో ఉన్నాడు.
- **గమనిక :** ఇక్కడ రాహు గ్రహం బుధ, గురు, శుక్ర గ్రహాల కలయికలో లేదు.
- ఈ జాతకుడు యొక్క ధన సంపాదన మామూలుగానే ఉంటుంది.

## 4/5/7/8/9/10 భావాలు - నక్షత్రాధిపతులు

- 4వ భావాధిపతి కుజ గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో స్థితి. అలాగే 4వ భావ నక్షత్రాధిపతి సూర్య గ్రహం 6వ స్థానం మిథున రాశిలో స్థితి.
- 5వ భావాధిపతి శుక్ర గ్రహం మరియు 5వ భావ నక్షత్రాధిపతి కుజ గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో స్థితి.


**Advanced Predictive Numerology Course in Telugu**

**Fee 5500/-**

**10 Live Zoom Classes**
**Video Recordings**

**Course Details**

- **Name Correction Good & Bad Names**
- **Numerology Vastu**
  Relationship with wife & Husband and Family Members
  Vastu Dosh and Remedies
  Financial Statas & Remedies
  Marriage Compability
- **Medical Numerology**
  Diseases & Remedies
- **Monthly Predictions**
  Solar Month Concept

**NARASIMHA SWAMY**
Professional Vedic & KP Astrologer and Numerologist, Astro – Numerology Vastu Professional KP & Nadi Astrology Teacher

**Watts App / Cell –**
**9652 47 5566**


CVL AKSHARA FOUNDATION

- **7వ భావాధిపతి చంద్ర గ్రహం తులారాశిలో బాల్యావస్థలో ఉంది. కావున 9వ స్థానములో స్థితి. అలాగే 7వ భావ నక్షత్రాధిపతి బుధ గ్రహం గ్రహం 6వ స్థానం మిథున రాశిలో స్థితి.**
- **8వ భావాధిపతి సూర్య గ్రహం 6వ స్థానం మిథున రాశిలో స్థితి. అలాగే 8వ భావ నక్షత్రాధిపతి శుక్ర గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో స్థితి.**
- **9వ భావాధిపతి బుధ గ్రహం 6వ స్థానం మిథున రాశిలో స్థితి. అలాగే 9వ భావ నక్షత్రాధిపతి కుజ గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో స్థితి.**
- **10వ భావాధిపతి శుక్ర 'గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో స్థితి. అలాగే 10వ భావ నక్షత్రాధిపతి గురు గ్రహం 5వ స్థానం లో స్థితి.**
- **4/5/7/8/9/10 భావాల విశ్లేషణ పద్ధతిని పరిగణలోకి తీసుకుంటే - 7,8 స్థానాలకు శుక్ర, కుజ గ్రహాలతో సిగ్నిఫికేషన్స్ ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది.**

## 7/8 భావాలు - నక్షత్రాధిపతులు

- **8వ భావాధిపతి  సూర్య గ్రహం 6వ స్థానం మిథున రాశిలో 25:38:50 డిగ్రీలలో ఉన్నాడు. అలాగే 8వ భావ నక్షత్రాధిపతి శుక్ర గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో 21:19:37 డిగ్రీలలో ఉంది.**
- **అలాగే కుజ గ్రహం 7వ స్థానం కర్కాటక రాశిలో 21:58:36 డిగ్రీలలో ఉంది.**
- **ఈ మూడు గ్రహాల డిగ్రీలు ఒకరికొకరు 5 డిగ్రీల లోపు ఉన్నారు. అలాగే 7వ భావ నక్షత్రాధిపతి చంద్ర గ్రహం కుజ గ్రహానికి చెందిన చిత్త నక్షత్రంలో స్థితి. కావున ఈ జాతకుడికి భార్య యొక్క ధన సంపాదన బాగుంటుంది. భార్యయొక్క స్థిరాస్తుల విషయంలో ఈ జాతకుడికి అదృష్టాలు ఖచ్చితంగా ఉంటాయని చెప్పవచ్చు**

CVL AKSHARA FOUNDATION

★★★★★

## గోల్డెన్ రూల్

ఆత్మకారక గ్రహం & అమాత్య కారక గ్రహం - ఈ గ్రహాలకు ఒకరికొకరికి బలంగా సిగ్నిఫికేసన్స్ ఉంటే, వీరికి జీవితంలో ఆర్థికపరమైన సమస్యలు ఉండవు.

అలాగే అమాత్య కారక గ్రహానికి 2వ స్థానానికి / స్థానాధిపతికి సిగ్నిఫికేసన్స్ ఉంటే - ఈ ఫలితాలు ఇంకా బాగుంటాయి

ఏ గ్రహ గోచరమైన - ఈ ఆత్మకారక గ్రహం మీదుగా సంచరిస్తున్నప్పుడు లేదా సిగ్నిఫికేసన్స్ వచ్చిన ఆ గోచార సమయంలో వ్యాపార, వృత్తి, ఉద్యోగాలలో మంచి అభివృద్ధి ఉంటుంది. అలాగే ధన సంపాదన చాలా బాగుంటుంది, అలాగే కుటుంబంలో శుభ కార్యాలు జరుగుతాయి.

# వార్షిక రాశి ఫలాలు - 2023

| NARASIMHA SWAMY
Professional Vedic & KP Astrologer and Numerologist, Astro – Numerology Vastu
Professional KP & Nadi Astrology Teacher

### ఇక్కడ జనవరి 1, 2023 –

రాశి చక్రం ఇవ్వడం జరిగింది గమనించగలరు. ఈ రాశి చక్రంలోని గ్రహాలను పరిగణలోకి తీసుకుని వార్షిక (సంవత్సర )ఫలితాలు చెప్పడం జరుగుతుంది

### మన వ్యక్తిగత రాశి చక్రములో

శని, మరియు గురు గ్రహాల యొక్క గోచారాన్ని దృష్టిలో ఉంచుకుని జాతకుడు / జాతకురాలి వార్షిక పలితాలు చెప్పడము జరుగుతుంది.

ఈ రెండు గ్రహాలను దృష్టిలో ఉంచుకుని 12 రాశుల వారికి కేవలము వారి యొక్క లగ్నాన్ని మరియు లగ్నాధిపతిని మాత్రమే దృష్టిలో ఉంచుకుని చెప్పడము జరుగుతుంది.

### సంఖ్యా శాస్త్ర ప్రకారం

మీరు ఏ నెలలో జన్మించారో ఆ నెల ప్రకారం, అనగా సౌర మాసం ప్రకారం ( Solar Month ) ఇవ్వడం జరిగింది.

ఈ పలితాలు వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధి ఎలా ఉంటుంది. అలాగే వ్యాపారములో లాభ నష్టాల గురించి, అలాగే 2023 సంవత్సరంలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుంది. అలాగే ఆరోగ్యం బాగుంటుందా లేదా అని చెప్పడము జరుగుతుంది

<table>
<tr><td>IV 21:32:37<br>Ju 07:06:37</td><td>Fo 05:53:43<br>Mo 10:06:36<br>Ra 16:06:48<br>V 21:01:03</td><td>Ma[R] 14:58:15<br>VI 17:00:32</td><td>VII 12:01:31</td></tr>
<tr><td>III 18:12:04</td><td colspan="2" rowspan="2">Name: JANUARY MONTH<br>Date: Jan 1, 2023<br>Time: 06:32:00 AM<br>Latitude: 17° 22' 0" North<br>Longitude: 78° 28' 0" East</td><td>VIII 13:56:43</td></tr>
<tr><td>Sa 28:20:07<br>II 13:56:43<br>Ve 03:20:56</td><td>IX 18:12:04</td></tr>
<tr><td>Me[R] 29:35:31<br>Su 16:14:24<br>I 12:01:31</td><td>XII 17:00:32</td><td>XI 21:01:03<br>Ke 16:06:48</td><td>X 21:32:37</td></tr>
</table>

**సౌర మాసం (Solar Month) – అదృష్ట సంఖ్యా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | 22 డిసెంబర్ | – | 20 జనవరి | : | 8 |
| 2. | 21 జనవరి | – | 19 ఫిబ్రవరి | : | 4 |
| 3. | 20 ఫిబ్రవరి | – | 20 మార్చి | : | 7 |
| 4. | 21 మార్చి | – | 20 ఏప్రిల్ | : | 9 |
| 5. | 21 ఏప్రిల్ | – | 21 మే | : | 6 |
| 6. | 22 మే | – | 21 జూన్ | : | 5 |
| 7. | 22 జూన్ | – | 22 జులై | : | 2 |
| 8. | 23 జులై | – | 23 ఆగష్టు | : | 1 |
| 9. | 24 ఆగష్టు | – | 23 సెప్టెంబర్ | : | 5 |
| 10. | 24 సెప్టెంబర్ | – | 23 అక్టోబర్ | : | 6 |
| 11. | 24 అక్టోబర్ | – | 22 నవంబర్ | : | 9 |
| 12. | 23 నవంబర్ | – | 21 డిసెంబర్ | : | 3 |

## శని గ్రహ గోచారం

- ప్రస్తుతము శని గ్రహ గోచారం జనవరి 1, 2023 రోజున మకర రాశిలో 28:20:07 డిగ్రీలలో ఉన్నాడు జనవరి 16 వరకు మకర రాశిలో ఉంటాడు. తరువాత జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ కుంభ రాశిలోనే రెండున్నర సంవత్సరాలు సంచరిస్తాడు
- మీ యొక్క లగ్నం నుండి కుంభరాశి ఏ భావము అవుతుంది. ఆ భావము ఎలాంటి పలితాలను తెలియజేస్తుంది, అనే విషయాల గురించి తెలుసుకుందాం




## గురు గ్రహ గోచారం

- ప్రస్తుతము గురు గ్రహ గోచరం జనవరి 1, 2023 రోజున మీనరాశిలో 7:06:37 డిగ్రీలలో ఉన్నాడు.
- తరువాత ఏప్రిల్ 22, 2023 రోజున మేష రాశిలోకి ప్రవేశిస్తాడు
- తరువాత సెప్టెంబర్ 4, 2023 రోజున గురు గ్రహ గోచరం మేష రాశిలో 21 డిగ్రీలలో వక్రంలో ఉంటాడు. మేష రాశిలోనే డిసెంబర్ 31, 2023 వరకు వక్రంలోనే ఉంటాడు
- కావున మీన రాశి నుండి పరిగణలోకి తీసుకోవాలి




# మరొక ప్రధానమైన విషయం

- గురు, శని గ్రహాల గోచారంతో పాటు రాహు, కేతు గ్రహాల గోచార స్థితులను పరిగణలోకి తీసుకుని ఈ ఫలితాలు చెప్పడం జరుగుతుంది.
- జనవరి 1, 2023 రోజున రాహు గ్రహ గోచరం మేష రాశిలో 16:06:48 డిగ్రీలలో ఉంది. అలాగే కేతు గ్రహం తులా రాశిలో 16:06:48 డిగ్రీలలో ఉంది.

## గమనిక :

- ద్వాదశ రాశుల వారికి ఈ వార్షిక ఫలితాలు లగ్నం నుండి పరిగణలోకి తీసుకుని చెప్పడం జరుగుతుంది. ఇప్పుడు వివరించబోతున్న ఈ ఫలితాలు చంద్ర రాశి నుండి కూడా పరిగణలోకి తీసుకోవచ్చు. మొదటి ప్రాముఖ్యత లగ్నానికి ఇవ్వాలి.

- మీ యొక్క వ్యక్తిగత రాశి చక్రంలో ప్రస్తుతం జరుగుతున్న మహాదశ / భుక్తి / అంతర అధిపతులను పరిగణలోకి తీసుకోవాలి.
- కావున మీ యొక్క వ్యక్తిగత రాశి చక్రంలో ప్రస్తుతం జరుగుతున్న మహాదశ / భుక్తి / అంతర అధిపతులకు ఇక్కడ ఇవ్వబడిన స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉన్నప్పుడు మాత్రమే - ఇక్కడ ద్వాదశ రాశులకు ఇవ్వబడిన ఫలితాలను పరిగణలోకి తీసుకోవాలి.

- ధన సంపాదన – 2, 5,10, 11 స్థానాలు
- ధన నష్టాలు – 6, 8, 12 స్థానాలు
- కుటుంబం – 2, 5, 7, 11 స్థానాలు
- ఆరోగ్యం – 1, 5, 11 స్థానాలు
- అనారోగ్యం – 6, 8, 12 స్థానాలు

**ప్రధానమైన విషయం - జాతకుడు / జాతకురాలి యొక్క వృత్తి ఏదైనా సరే, అనగా ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రయివేట్ ఉద్యోగం లేదా వ్యాపారంలో ఉన్నా సరే, ప్రతి ఒకరికి ఈ 2023 సంవత్సరంలో ధన సంపాదన ఎలా ఉంటుందని చెప్పడం జరుగుతుంది. అలాగే కుటుంబం, ఆరోగ్యం మరియు పరిహారాల గురించి చెప్పడం జరుగుతుంది.**

CVL AKSHARA

---

## 1. మేష రాశి / లగ్నం - 2023

- **మేష రాశి / లగ్నం - అధిపతి కుజ గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. మేషరాశి నుండి కుంభ రాశి 11వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** మేష రాశి నుండి మీన రాశి 12వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**మేష రాశి గురు, శని గ్రహాల గోచార ప్రభావంలో ఉంది. కావున సహజంగా 2023 సంవత్సరంలో ఈ రాశి /లగ్నం వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. స్థిరాస్తుల మీద పెట్టుబడులు పెడుతారు. అలాగే ఆదాయం పెంచుకోవడానికి చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవవుతాయి.**

**మేష రాశిలో రాహు గ్రహ గోచార స్థితి ప్రభావం వలన వారసత్వ ఆస్తుల విషయంలో ఫలితాలు ప్రతికూలంగా ఉంటాయి. అలాగే జీవిత భాగస్వామికి ధన నష్టాలు ఉండే ఉంటాయి**

- మేష రాశికి అధిపతి అయిన కుజ గ్రహం ఏ స్థానములో స్థితి అయిన సరే 11వ స్థానము కుంభరాశితో లేదా అధిపతి శని గ్రహంతో బలంగా సిగ్నిఫికేసన్స్ ఉంటె వృత్తి ఉద్యోగాలలో మంచి అభివృద్ధి ఉంటుంది. అలాగే వ్యాపారము చేస్తున్నవారికి అదృష్టాలు వరిస్తాయి.

- అలాగే కుజ గ్రహం స్వంత నక్షత్రాలలో స్థితి అయిన లేదా శని, గురు గ్రహానికి చెందిన నక్షత్రాలలో స్థితి అయి 11వ స్థానము కుంభరాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు అద్భుతంగా ఉంటాయి.
- అలాగే ప్రస్తుతం వీరికి కుజ భుక్తి నడిస్తే ఫలితాలు ఇంకా అద్భుతంగా ఉంటాయి.
- మీ వ్యక్తిగత రాశి చక్రంలో గురు, శని గ్రహాల గోచార దృష్టి కుజ గ్రహం మీద లేకుంటే ఈ ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి. ఒకవేళ కుజ గ్రహం మీద దృష్టి ఉంటే ఈ ఫలితాలు ఇంకా చాలా బాగుంటాయి, అలాగే అదృష్టాలు కూడా వరిస్తాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **మర్చి 21 నుండి ఏప్రిల్ 20** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- మేష గురు, శని గ్రహాల గోచార ప్రభావంలో మేష రాశి ఉంది. కావున కుటుంబంలో శుభ కార్యాలు జరుగుతాయి.
- యుక్త వయస్సు వచ్చిన వారికి వివాహాలు జరిగే అవకాశాలు ఉంటాయి.
- సంతానం కోసం ఎదురుచూస్తున్న వారికి శుభ వార్తలు వింటారు.
- మొత్తానికి 2023 సంవత్సరంలో కుటుంబంలో పండగలాంటి వాతావరణం ఉంటుంది.
- మీ యొక్క వ్యక్తిగత రాశి చక్రంలో - మేష రాశిలోసంచరిస్తున్న రాహు గ్రహ గోచార దృష్టి కుజ గ్రహం మీద ఉంటె కుటుంబ సమస్యలు బాధిస్తాయి. అలాగే కోర్టు కేసులు కూడా బాధిస్తాయి.

CVL AKSHARA FOUNDATION

## ఆరోగ్యం :

- మేష రాశి తల, మెదడు విషయాలకు కారకత్వం వహిస్తుంది. కావున సూర్య గ్రహానికి కుజ గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె మైగ్రేన్, మెదడు సంబందిత సమస్యలు బాధిస్తాయి.
- అలాగే కుజ గ్రహానికి 6, 8, 12 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె తలకు సంబందించిన సమస్యలు మరింత తీవ్రంగా ఉంటాయి.
- అలాగే గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు మరియు జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ 2023 సంవత్సరంలో కాస్త జాగ్రతగా ఉండాలి.
- రాహు గ్రహ గోచార స్థితి ప్రమాదాలను ఇస్తాడు. అలాగే ఏదైనా అనారోగ్య సమస్య ఉంటె ఆ సమస్యను మరింత తీవ్రత చేసాడు. కావున ప్రయాణాలు చేస్తున్న సమయంలో జాగ్రత్తగా ఉండాలి. అనారోగ్య సమస్యలు ఉన్నవారు కూడా జాగ్రత్తగా ఉండాలి.

## పరిహారాలు :

- ప్రతి మంగళవారం అమ్మవారి గుడికి వెళ్ళాలి. ప్రతి రోజు శ్రీ అంగారక గాయత్రి మంత్రం 108 సార్లు జపించాలి.
- మేష రాశిలో అశ్విని, భరణి, కృత్తిక నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి

- **శ్రీ అంగారక గాయత్రి మంత్రం –**
  ఓం వీరధ్వజాయ విద్మహే
  విఘ్నహస్తాయ ధీమహీ
  తన్నో భౌమ ప్రచోదయాత్

- **అశ్విని గాయత్రి మంత్రం –**
  ఓం శ్వేతవర్ణై విద్మహే
  సుధాకరాయై ధిమహి
  తన్నో అశ్వినేన ప్రచోదయాత్

- **భరణి గాయత్రి మంత్రం –**
  ఓం కృష్ణవర్ణై విద్మహే
  దండధరాయై ధిమహి
  తన్నో భరణి: ప్రచోదయాత్

- **కృత్తిక గాయత్రి మంత్రం –**
  ఓం వహ్ణిదేహాయై విద్మహే
  మహాతపాయై ధీమహి
  తన్నో కృత్తికా ప్రచోదయాత్

---

## 2. వృషభ రాశి / లగ్నం - 2023

- **వృషభ రాశి / లగ్నం - అధిపతి శుక్ర గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రేవేశిస్తాడు. వృషభ రాశి నుండి కుంభ రాశి 10వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** వృషభ రాశి నుండి మీన రాశి 11వ స్థానం అవుతుంది.




### ధన సంపాదన :

**వృషభ రాశి ఒక గురుగ్రహ గోచార ప్రభావంలో ఉంది. కావున దేవాదాయ శాఖ మరియు ఆధ్యాత్మిక సంస్థలలో పని చేసేవారికి ధన సంపాదన బాగుంటుంది. అలాగే చిట్ ఫండ్ వ్యాపారాలు మరియు ఫైనాన్స్ సంబంధిత వ్యాపారాలు చేసేవారికి మంచి అభివృద్ధి ఉంటుంది. అలాగే గ్రూప్ 1 కేటగిరీ ఉద్యోగాలు చేసేవారికి కూడా 2023 సంవత్సరంలో చాలా బాగుంటుంది. ఇక మిగత వారికి మాములుగా ఉంటుంది.**

- వృషభ రాశికి అధిపతి శుక్ర గ్రహం – 2వ స్థానం మిథున రాశిలో లేదా 6వ స్థానం తులా రాశిలో లేదా 9వ స్థానం మకర రాశిలో లేదా 10వ స్థానము కుంభ రాశిలో లేదా 11వ స్థానం మీనరాశిలో స్థితి అయితే పలితాలు బాగుంటాయి.
- ఈ విదంగా కాకుండా మేష, సింహ మరియు ధనుస్సు రాశిలో శుక్ర గ్రహానికి చెందిన నక్షత్రాలలో అంటే **13.20 డిగ్రీల నుండి 26.40 డిగ్రీల** మద్యలో శుక్ర గ్రహం స్థితి అయిన ఈ పలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి శుక్ర భుక్తి నడిస్తే ఈ పలితాలు ఇంకా అద్బుతంగా ఉంటాయి.

- మీ వ్యక్తిగత రాశి చక్రంలో గురు, శని గ్రహాల గోచార దృష్టి శుక్ర గ్రహం మీద లేకుంటే ఈ ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి. ఒకవేళ దృష్టి ఉంటే ఈ ఫలితాలు ఇంకా చాలా బాగుంటాయి, అలాగే అదృష్టాలు కూడా వరిస్తాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **ఏప్రిల్ 21 నుండి మే 21** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- గురు గ్రహ గోచార స్థితిని పరిగణనలోకి తీసుకుంటే -.కూతుర్లు / కొడుకులు అభివృద్ధిలోకి వస్తారు. విదేశాలలో ఉన్నా కూతుర్లు / కొడుకులు ఇంటికి వస్తారు.
- కుటుంబమంతా బంధువులతో కళకళలాడుతూ ప్రతి ఒక్కరు ఆనందంగా ఉంటారు.
- అలాగే ఏ మాత్రం సమయం దొరికిన కుటుంబమంతా కలిసి తీర్థ యాత్రలు చేసే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి.
- ఒకవేళ మీ యొక్క వ్యక్తిగత రాశి చక్రంలో కేతు గ్రహ గోచరం శుక్ర గ్రహం మీద ఉంటె భార్య, భర్తల మధ్య అన్యోన్యత ఉండదు. నూతన దంపతులు విడాకుల కోసం కోర్టుకు వెళ్లే అవకాశాలు ఉంటాయి

CVL AKSHARA FOUNDATION

## ఆరోగ్యం :

- వృషభ రాశి ముఖం, కండ్లు, చెంపలు, గొంతు విషయాలకు కారకత్వం వహిస్తుంది.
- అలాగే శుక్ర గ్రహం అండాశయ సమస్యలు, అందం మరియు ముఖం మీద మచ్చలు, లైంగిక సమర్థత, నేత్ర సంబంధ సమస్యలు విషయాలకు కారకత్వం వహిస్తుంది.
- శుక్ర, చంద్ర గ్రహాలకు 6, 8, 12 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె అండాశయ సమస్యలు ఉంటాయి.
- అలాగే శుక్ర, కుజ గ్రహాలకు 2, 6 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె సంతాన సమస్యలు ఉంటాయి.
- కేతు గ్రహ గోచార స్థితి వృషభ రాశి ప్రభావంలో ఉంది. కావున గర్భంతో ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.
- శుక్ర గ్రహానికి 1, 2, 8 స్థానాలతో మరియు కేతు గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె నేత్ర సంబంధ సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.
- అలాగే రక్తహీనత, మూత్రపిండ సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.

## పరిహారాలు :

- ప్రతి శుక్రవారం అమ్మవారి గుడికి వెళ్ళాలి. ప్రతి రోజు శ్రీ వృషభ గాయత్రి మంత్రం జపించాలి.
- వృషభ రాశిలో కృత్తిక, రోహిణి, మృగశిర నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి

- **శ్రీ వృషభ గాయత్రి -**
  ఓమ్ ధీక్ష శృంగాయ విద్మహే
  వేద హస్తాయ ధీమహి,
  తన్నో వృషభ ప్రచోదయాత్

- **కృత్తిక గాయత్రి మంత్రం –**
  ఓం వహ్నిదేహాయై విద్మహే
  మహాతపాయై ధీమహి
  తన్నో కృత్తికా ప్రచోదయాత్

- **రోహిణి గాయత్రి మంత్రం –**
  ఓం ప్రజావిరుద్ధై చ విద్మహే
  విశ్వరూపాయై ధీమహి
  తన్నో రోహిణి ప్రచోదయాత్

- **మృగశిర గాయత్రి మంత్రం –**
  ఓం శశిశేఖరాయ విద్మహే
  మహారాజాయ ధిమహి
  తన్నో మృగశిర: ప్రచోదయాత్

---

# 3. మిథున రాశి / లగ్నం - 2023

- **మిథున రాశి / లగ్నం - అధిపతి బుధ గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రేవేశిస్తాడు. మిథున రాశి నుండి కుంభ రాశి 9వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** మిథున రాశి నుండి మీన రాశి 10వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**మిథున రాశి గురు, శని గ్రహాల గోచార ప్రభావంలో ఉంది. అలాగే మీనరాశిలో ఉన్న గురు గ్రహ గోచరానికి మిథున రాశి 4వ స్థానం అవుతుంది. కావున 2023 సంవత్సరంలో మిథున రాశి వారికి వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో అభివృద్ధి ఉంటుంది. అలాగే ధన సంపాదనతో పాటు అదృష్టాలు కూడా ఉంటాయి. ఈ సంవత్సరంలో వీరు ఏ పని మొదలుపెట్టిన విజయవంతం అవుతుంది. ప్రత్యేకించి విద్య సంస్థ వ్యాపారాలు చేసేవారికి అలాగే ఉపాధ్యాయ వృత్తిలో ఉండేవారికి 2023వ సంవత్సరం అదృష్టాలను ఇచ్చే సంవత్సరం అని చెప్పవచ్చు.**

**మిథున రాశికి 5వ స్థానం తులారాశిలో కేతు గ్రహ గోచార స్థితి ప్రభావం బుధ గ్రహం మీద ఉంటె ప్రత్యేకించి విద్య సంబంధిత వ్యాపారాలు చేసే వారికీ నష్టాలు ఉంటాయి. వీరు ఆర్థిక పరమైన విషయాలలో మంచి ప్రణాళిక చేసుకుంటే అధిగమించవచ్చు.**

- మిథున లగ్నానికి అధిపతి బుధ గ్రహం – ఈ బుధ గ్రహం లగ్నంలో లేదా 4వ స్థానం కన్య రాశిలో లేదా 5వ స్థానం తుల రాశిలో లేదా 7వ స్థానం ధనుస్సు రాశిలో లేదా 9వ స్థానం కుంభరాశిలో స్థితి అయి, అదనంగా గురు గ్రహంతో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి. ప్రత్యేకించి వ్యాపారం చేస్తున్న వారికి ధన సంపాదన బాగుంటుంది

- అలాగే ఈ బుధ గ్రహం 2వ స్థానం కర్కాటక రాశిలో తన స్వంత నక్షత్రం ఆశ్లేష నక్షత్రములో లేదా 6వ స్థానం వృచ్చిక రాశిలో తన స్వంత నక్షత్రం జేష్ఠ నక్షత్రములో లేదా 10వ స్థానం మీన రాశిలో తన స్వంత నక్షత్రం రేవతి నక్షత్రములో స్థితి అయి, 6వ స్థానం వృచ్చిక రాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి బుధ భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.
- మీ వ్యక్తిగత రాశి చక్రంలో గురు, శని గ్రహాల గోచార దృష్టి బుధ గ్రహం మీద లేకుంటే ఈ ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి. ఒకవేళ దృష్టి ఉంటే ఈ ఫలితాలు ఇంకా చాలా బాగుంటాయి, అలాగే అదృష్టాలు కూడా వరిస్తాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **మే 21 నుండి జూన్ 21** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- గురు గ్రహ గోచార స్థితి మీన రాశి నుండి 4వ స్థానం మిథున రాశి అవడం చేత, కుటుంబంలో ఎప్పటినుండో ఉన్న గొడవలు పోతాయి. కుటుంబ సమస్యల నుండి విముక్తి వస్తుంది. అలాగే భార్య, భర్తల మధ్య అన్యోన్యత వస్తుంది.
- అలాగే సంతానం కోసం ఎదురుచూస్తున్న వారికి ఖచ్చితంగా గర్భం వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.
- ఒకవేళ మీ వ్యక్తిగత రాశి చక్రంలో బుధ గ్రహం కేతు గ్రహ గోచార ప్రభావంలో ఉంటె అబార్షన్స్ జరిగే అవకాశాలు ఉంటాయి. కావున గర్భంతో ఉన్నవారు జాగ్రతగా ఉండాలి.

## ఆరోగ్యం :

- మిథున రాశి భుజాలు, చేతులు, చేతి వేళ్ళు సూచిస్తుంది. అలాగే బుధ గ్రహం ప్రధానంగా నరాల సమస్యలు, చర్మం, మరియు పిచ్చి విషయాలకు కారకత్వం వహిస్తాడు.
- గురు, శని గ్రహాల గోచార ప్రభావాన్ని పరిగణలోకి తీసుకుంటే సహజంగా ఉండే బుజాల నొప్పులు, కండరాల నొప్పులు బాధిస్తాయి.
- బుధ గ్రహానికి 1, 8 స్థానాలతో సిగినిఫికేషన్స్ ఉంటె నరాల సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పవచ్చు. అలాగే అదనంగా 12వ స్థానంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ నరాల సమస్య ముదిరి ఆసుపత్రికి వెళ్లే అవకాశాలు ఉంటాయి.
- అలాగే బుధ గ్రహానికి 2, 5, 8 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె పిచ్చి ముదిరి మానసిక సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాగే అదనంగా మారక, బాధక స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఆత్మహత్య చేసుకునే అవకాశాలు కూడా ఉంటాయి

## పరిహారాలు :

- ప్రతి బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు శ్రీ వేంకటేశ్వర గాయత్రి మంత్రం జపించాలి.

- మిథున రాశిలో మృగశిర, ఆరుద్ర, పునర్వసు నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి.

- **శ్రీ వేంకటేశ్వర గాయత్రి -**
ఓం నిరంజనాయ విద్మహే
నిరాధారాయ ధీమహి,
తన్నో వేంకట ప్రచోదయాత్.

- **మృగశిర గాయత్రి మంత్రం –**
ఓం శశిశేఖరాయ విద్మహే
మహారాజాయ ధిమహి
తన్నో మృగశిర: ప్రచోదయాత్

- **ఆరుద్ర గాయత్రి మంత్రం –**
ఓం మహాశ్రేష్ఠాయ విద్మహే
పశుం తనాయ ధిమహి
తన్నో ఆర్ద్రా: ప్రచోదయాత్

- **పునర్వసు గాయత్రి మంత్రం –**
ఓం ప్రజా వరుద్దై చ విద్మహే
అదితి పుత్రాయ ధిమహి
తన్నో పునర్వసు ప్రచోదయాత్

---

## 4. కర్కాటక రాశి / లగ్నం - 2023

- **కర్కాటక రాశి / లగ్నం - అధిపతి చంద్ర గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. కర్కాటక రాశి నుండి కుంభ రాశి 8వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** కర్కాటక రాశి నుండి మీన రాశి 9వ స్థానం అవుతుంది.




### ధన సంపాదన :

**ఒక గురు గ్రహ గోచార ప్రభావంలో కర్కాటక రాశి ఉంది. కావున ప్రత్యేకించి ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు, అలాగే టూరిజం, ఆహార సంబంధ వ్యాపారాలు మరియు వైద్య సంబంధ వ్యాపారాలు చేసేవారికి ధన సంపాదన బాగుంటుంది. అలాగే కొత్తగా వ్యాపారం చేయాలనుకునే వారికి 2023 సంవత్సరంలో లాభాలు చాలా బాగుంటాయి అలాగే మంచి గుర్తింపు కూడా వస్తుంది. అలాగే ఈ రాశి వారికి షేర్ మార్కెట్ వ్యాపారాలు కూడా కలిసి వస్తాయి. అలాగే స్థిరాస్తులుమీద పెట్టుబడులు పెట్టె అవకాశాలు కూడా ఉన్నాయి.**

**ఒకవేళ మీ వ్యక్తిగత రాశి చక్రంలో చంద్ర, శుక్ర గ్రహాలు రాహు, కేతు గ్రహ గోచార ప్రభావంలో ఉంటె షేర్ మార్కెట్ వ్యాపారాలు చేసేవారికి నష్టాలు ఉంటాయి.**

- కర్కాటక లగ్నానికి అధిపతి చంద్ర గ్రహం – ఈ చంద్ర గ్రహం లగ్నంలో లేదా 2వ స్థానం సింహ రాశిలో లేదా 5వ స్థానం వృచ్చిక రాశిలో లేదా 9వ స్థానం మీన రాశిలో లేదా 10వ స్థానం మేష

రాశిలో స్థితి అయి, అదనంగా 7వ స్థానం మకర రాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ధన సంపాదన బాగుంటుంది. అలాగే బ్యాంక్ బ్యాలెన్స్ కూడా బాగుంటుంది

- అలాగే 11వ స్థానం వృషభ రాశిలో చంద్ర గ్రహానికి చెందిన రోహిణి నక్షత్రంలో స్థితి అయి 7వ స్థానము మకర రాశితో మంచి సిగ్నిఫికేసన్స్ ఉంటె పలితాలు చాలా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి చంద్ర భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.
- అలాగే 3వ స్థానం కన్య రాశిలో చంద్ర గ్రహానికి చెందిన హస్త నక్షత్రములో స్థితి అయి 7వ స్థానము మకర రాశితో మంచి సిగ్నిఫికేసన్స్ ఉంటె పలితాలు బాగుంటాయి.
- గురు గ్రహ గోచారం చంద్ర గ్రహం మీద ఉంటె ధన సంపాదన పెరుగుతుంది. అలాగే అదృష్టాలు కూడా ఉంటాయి.
- అలాగే శని గ్రహ గోచారం చంద్ర గ్రహం మీద ఉంటె ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **జూన్ 22 నుండి జులై 22** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- సహజంగా 2023 సంవత్సరంలో సహజంగా కుటుంబంలో మానసిక ప్రశాంతత ఉండదు. మీ యొక్క వ్యక్తిగత రాశి చక్రంలో గురు గ్రహ గోచార దృష్టి చంద్ర గ్రహం మీద ఉంటె కుటుంబంలో అందాలు ఉంటాయి.
- అలాగే తండ్రి కొడుకుల మధ్య మంచి స్నేహ బంధం ఉంటుంది. అలాగే వివాహం కాని వారికి వివాహం జరిగే అవకాశాలు ఉంటాయి.
- అలాగే మీ యొక్క రాశి చక్రంలో చంద్ర గ్రహం బలంగా ఉంటె ఈ ఫలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే మీ యొక్క రాశి చక్రంలో చంద్ర గ్రహం బలంగా ఉంటె ఈ ఫలితాలు ఇంకా బాగుంటాయి. అలాగే సంతానం కోసం ఎదురుచూస్తున్న వారికి ఖచ్చితంగా గర్భం వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.
- ఒకవేళ శని గ్రహ గోచార దృష్టి చంద్ర గ్రహం మీద ఉంటె మానసిక ప్రశాంతత ఉండదు.

## ఆరోగ్యం :

- కర్కాటక రాశి ఛాతీ, రొమ్ము, ఊపిరితిత్తులు విషయాలకు కారకత్వం వహిస్తుంది. అలాగే చంద్ర గ్రహం ఆస్తమా, నిద్రలేమి, మధుమేహం, ఋతుక్రమ సమస్యల గురించి తెలియజేస్తుంది.
- సహజంగా 2023 సంవత్సరంలో ఈ కర్కాటక రాశి వారికి ఆస్తమా మరియు నిద్ర సమస్యలు బాధిస్తాయి.
- రాశి చక్రంలో శని గ్రహ గోచార దృష్టి చంద్ర గ్రహం మీద ఉండి చంద్ర గ్రహానికి 4,5 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.
- అలాగే చంద్ర గ్రహానికి 12వ స్థానంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె నిద్ర లేమి మరియు రక్తహీనత సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

CVL AKSHARA FOUNDATION

- చంద్ర గ్రహానికి శుక్ర గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉండి జలరాశులతో సిగ్నిఫికేషన్స్ ఉంటె మధుమేహ వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రతగా ఉండాలి.

## పరిహారాలు :

- ప్రతి సోమవారం అమ్మవారి గుడికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు చంద్ర గాయత్రి మంత్రం జపించాలి.
- కర్కాటక రాశిలో పునర్వసు, పుష్యమి, ఆశ్లేష నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏద్దైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి

- **శ్రీ చంద్ర గాయత్రి -**
  ఓం క్షీర పుత్రాయ విద్మహే
  అమృతతత్త్వాయ ధీమహి,
  తన్నోశ్చంద్రః ప్రచోదయాత్

- **పునర్వసు గాయత్రి మంత్రం –**
  ఓం ప్రజా వరుద్ధై చ విద్మహే
  అదితి పుత్రాయ ధిమహి
  తన్నో పునర్వసు ప్రచోదయాత్

- **పుష్యమి గాయత్రి మంత్రం –**
  ఓం బ్రహ్మవర్చసాయ విద్మహే
  మహాదిశాయాయ ధిమహి
  తన్నో పుష్య: ప్రచోదయాత్

- **ఆశ్లేష గాయత్రి మంత్రం –**
  ఓం ఓం సర్పరాజాయ విద్మహే
  మహారోచకాయ ధిమహి
  తన్నో ఆశ్లేష: ప్రచోదయాత్

CVL AKSHARA FOUNDATION

---

## 5. సింహ రాశి / లగ్నం - 2023

- **సింహ రాశి / లగ్నం - అధిపతి సూర్య గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. సింహ రాశి నుండి కుంభ రాశి 7వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** సింహ రాశి నుండి మీన రాశి 8వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**సింహ రాశి మీద గురు గ్రహ గోచార ప్రభావం లేదు. శని గ్రహ గోచరం సింహ రాశి ప్రభావంలో ఉంది. కావున ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాత్రమే 2023 సంవత్సరంలో ధన సంపాదన బాగుంటుంది. అలాగే వీరు ఏ పని మొదలు పెట్టిన విజయవంతం అవుతాయి. అలాగే మిగతావారికి ధన సంపాదన మామూలుగానే ఉంటుంది. ప్రత్యేకించి వ్యాపారాలు చేసేవారికి నష్టాలు కూడా ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అలాగే రాజకీయ నాయకులకు కలిసి రాదు. ఆర్థిక పరమైన నష్టాలు, అలాగే చెడ్డ పేరు వస్తుంది.**

- సింహ లగ్నానికి అధిపతి సూర్య గ్రహము – ఈ సూర్య గ్రహం లగ్నంలో లేదా 5వ స్థానం ధనుస్సు రాశిలో లేదా 9వ స్థానం మేష రాశిలో స్థితి అయి, అలాగే 6వ స్థానం మకర రాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి.
- అలాగే సూర్య గ్రహానికి చెందిన స్వంత నక్షత్రాలలో అనగా కృత్తికా, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలలో స్థితి అయి 6వ స్థానము మకర రాశితో మంచి సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి సూర్య భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.
- గురు గ్రహ గోచార దృష్టి సూర్య గ్రహం మీద ఉంటె ఫలితాలు అద్భుతంగా ఉంటుంది. అలాగే శని గ్రహ గోచరం సూర్య గ్రాహం మీద ఉంటె ఫలితాలు అసలు బాగుండవు.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **జులై 23 నుండి ఆగష్టు 23** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- శని గ్రహ గోచార ప్రభావంలో సింహ రాశి ఉంది. కావున తండ్రీ, కొడుకుల మధ్య అన్యోనత ఉండదు.
- కొత్తగా వివాహం జరిగిన వారి మధ్య అన్యోన్యత ఉండదు. విడాకుల కోసం కోర్టుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. వీటి కారణంగా కుటుంబంలో మనశాంతి ఉండదు.
- వ్యక్తిగత రాశి చక్రంలో గురు గ్రహ గోచార దృష్టి సూర్య గ్రహం మీద ఉంటె ఈ సమస్యల నుండి కాస్త ఉపశమనం ఉంటుంది.

CVL AKSHARA FOUNDATION

## ఆరోగ్యం :

- సింహ రాశి గుండె, పొట్ట, వెన్నెముక, విషయాలను సూచిస్తుంది. అలాగే సూర్య గ్రహం జ్వరాలు, తల, మెదడు, గుండె, పొట్ట విషయాలకు కారకత్వం వహిస్తాడు.
- కావున శని గ్రహ గోచార ప్రభావాన్ని పరిగణలోకి తీసుకుంటే జ్వరాలు, అలాగే జీర్ణ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.
- సింహ రాశికి 3వ స్థానం తులారాశిలో కేతు గ్రహ గోచరం, అలాగే 9వ స్థానం మేష రాశిలో రాహు గ్రహ గోచరం. కావున జీర్ణ సంబంధ సమస్యలు వస్తాయి. వీటి కారణంగా ఆపరేషన్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి
- గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.
- అదనంగా శని గ్రహ గోచరం సూర్య గ్రాహం మీద ఉంటె పైల్స్, పచ్చ కామెర్లు, మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి

## పరిహారాలు :

- ప్రతి అది, సోమవారాలు శివాలయానికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు శ్రీ సూర్య గాయత్రి మంత్రం జపించాలి.
- సింహ రాశిలో మఖ, పుబ్బ, ఉత్తర నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి.

- **శ్రీ సూర్య గాయత్రి -**
  ఓం భాస్కరాయ విద్మహే
  దివాకరాయ ధీమహి,
  తన్నో సూర్యః ప్రచోదయాత్

- **మఖ గాయత్రి మంత్రం –**
  ఓం మహా అనగాయ విద్మహే
  పిత్రియాదేవాయ ధిమహి
  తన్నో మఖ: ప్రచోదయాత్

- **పుబ్బ గాయత్రి మంత్రం –**
  ఓం అరియంనాయ విద్మహే
  పశుదేహాయ ధీమహి
  తన్నో పూర్వఫల్గుణి ప్రచోదయాత్

- **ఉత్తర గాయత్రి మంత్రం –**
  ఓం మహాబకాయై విద్మహే
  మహాశ్రేష్ఠాయై ధీమహి తన్నో
  ఉత్తర ఫల్గుణి ప్రచోదయాత్

---

# 6. కన్యారాశి / లగ్నం - 2023

- **కన్య రాశి / లగ్నం - అధిపతి బుధ గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. కన్య రాశి నుండి కుంభ రాశి 6వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** కన్య రాశి నుండి మీన రాశి 7వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**కన్యా రాశి మీద గురు గ్రహ గోచార ప్రభావం ఉంది. అలాగే కన్యారాశికి 2వ స్థానం తులా రాశిలో కేతు గ్రహ గోచార స్థితి. కావున ఆధ్యాత్మిక సంబంధిత ఉద్యోగస్తులకు లేదా వ్యాపారం చేస్తున్నవారికి ధన సంపాదన బాగుంటుంది. మిగతావారికి అసలు బాగుండదు. ఆర్థికంగా నష్టాలు ఎక్కువగా ఉంటాయి.**

**అలాగే వైద్య సంబంధిత ఉద్యోగస్తులకు లేదా వ్యాపారం చేస్తున్నవారు జాగ్రతగా ప్రణాళిక చేసుకుంటే నష్టాలను అధిగమించవచ్చు.**

- కన్యా లగ్నానికి అధిపతి బుధ గ్రహం – బుధ గ్రహం లగ్నంలో లేదా 5వ స్థానం మకర రాశిలో లేదా 9వ స్థానం వృషభ రాశిలో లేదా 10వ స్థానం మిథున రాశిలో స్థితి అయి 5వ స్థానం మకర రాశితో మంచి సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు బాగుంటాయి.
- అలాగే బుధ గ్రహానికి చెందిన స్వంత నక్షత్రాలలో స్థితి అయి 5వ స్థానము మకర రాశితో మంచి సిగ్నిఫికేసన్స్ ఉంటె పలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి బుధ భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.
- గురు, శని గ్రహాల గోచార దృష్టి బుధ గ్రహం మీద ఉంటె ఫలితాలు చాల బాగుంటాయి.
- రాహు, కేతు గ్రహాల గోచార దృష్టి బుధ గ్రహం మీద ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **ఆగస్ట్ 24 నుండి సెప్టెంబరు 23** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- గురు గ్రహ గోచార స్థితి కారణంగా కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.
- కుటుంబంలోపండగలాంటి వాతావరణం ఉన్నపటికీ, కన్యా రాశికి 2వ స్థానం తులారాశిలో కేతు గ్రహ గోచార స్థితి కారణంగా ప్రేమ వివాహం చేసుకున్న వారి మధ్య అన్యోనత ఉండదు. ఈ కారణంగావిడాకుల కోసం కోర్టుకు వెళ్లే అవకాశాలు ఉంటాయి.
- అలాగే పుత్రుల వలన నష్టాలు ఉంటాయి.

## ఆరోగ్యం :

- కన్యా రాశి పొట్ట కింది భాగం, నడుం సూచిస్తుంది. అలాగే బుధ గ్రహం ప్రధానంగా నరాల సమస్యలు, చర్మం, మరియు పిచ్చి విషయాలకు కారకత్వం వహిస్తాడు.
- కేతు గ్రహం పొట్టలోని ప్రేగులు విషయానికి కారకత్వం వహిసాడు.కేతు గ్రహ గోచార ప్రభావంలో కన్యా రాశి ఉంది. కావున జీర్ణ సంబంధ సమస్యలు ఉంటాయి. వీటి కారణంగా పొట్టకు సంబందించిన ఆపరేషన్స్ జరిగే అవకాశాలు ఉంటాయి. గతంలో ఆపరేషన్స్ జరిగిన వారు చాలా జాగ్రత్తగా ఉండాలి,
- వ్యక్తిగత రాశి చక్రంలో బుధ గ్రహానికి కుజ గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె నడుం నొప్పి సమస్యలు ఉంటాయి. అలాగే అదనంగా 8వ స్థానం / స్థానాధిపతితో సిగ్నిఫికేషన్స్ ఉంటె ఈ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది.
- బుధ గ్రహానికి 2, 8 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె చర్మ సంబంధ వ్యాధులు ఉంటాయి.

## పరిహారాలు :

- ప్రతి బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు శ్రీ వేంకటేశ్వర గాయత్రి మంత్రం జపించాలి.
- కన్యా రాశిలో ఉత్తర, హస్త, చిత్త నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి.

CVL AKSHARA FOUNDATION

- **శ్రీ వేంకటేశ్వర గాయత్రి -**
  ఓం నిరంజనాయ విద్మహే
  నిరాధారాయ ధీమహి,
  తన్నో వేంకట ప్రచోదయాత్.

- **ఉత్తర గాయత్రి మంత్రం –**
  ఓం మహాబకాయై విద్మహే
  మహాశ్రేష్ఠాయై ధీమహి తన్నో
  ఉత్తర ఫల్గుణి ప్రచోదయాత్

- **హస్త గాయత్రి మంత్రం –**
  ఓం ప్రయచ్ఛతాయై విద్మహే
  ప్రకృప్రణీతాయై ధీమహి
  తన్నో హస్తా: ప్రచోదయాత్

- **చిత్త గాయత్రి మంత్రం –**
  ఓం మహాద్రుష్టాయై విద్మహే
  ప్రజారపాయై ధీమహి
  తన్నో చిత్త: ప్రచోదయాత్

---

# 7. తులా రాశి / లగ్నం - 2023

- **తులా రాశి / లగ్నం - అధిపతి శుక్ర గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. తులా రాశి నుండి కుంభ రాశి 5వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** తులా రాశి నుండి మీన రాశి 6వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**తులా రాశి శని గ్రహ గోచార ప్రభావంలో ఉంది. అలాగే కేతు గ్రహ గోచార స్థితి కూడా తులా రాశిలో ఉంది. గురు గ్రహ గోచార స్థితి ప్రభావం తులారాశి మీద లేదు. కావున ఈ రాశి వారికీ 2023 సంవత్సరంలో ధన సంపాదన మాములుగా ఉంటుంది. ఫాషన్ డిజైనింగ్ ఉద్యోగస్తులకు, మరియు వ్యాపారస్తులకు మాత్రమే కాస్త బాగుంటుంది, అలాగే ఆహార సంబంధ వ్యాపారాలు మరియు వ్యవసాయం చేసేవారికి కూడా కాస్త బాగుంటుంది. మిగతా వారికి అసలు బాగుండదు.**

- తుల లగ్నానికి అధిపతి శుక్ర గ్రహం – లగ్నంలో లేదా 5వ స్థానం కుంభ రాశిలో లేదా 9వ స్థానం మిథున రాశిలో లేదా 10వ స్థానం కర్కాటక రాశిలో బుధ నక్షత్రం అశ్లేషలో స్థితి అయి 4వ స్థానము మకర రాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి.
- అలాగే శుక్ర గ్రహానికి చెందిన నక్షత్రాలలో శుక్ర గ్రహం స్థితి అయి 4వ స్థానము మకర రాశితో మరియు 3వ స్థానము ధనుస్సు రాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె పలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి శుక్ర భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.

- వ్యక్తిగత రాశి చక్రంలో గురు, శని గ్రహాల గోచార దృష్టి శుక్ర గ్రహం మీద ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి. అలాగే రాహు, కేతు గ్రహాల ప్రభావములో ఉంటె ఫలితాలు అసలు బాగుండవు.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 23** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- శని, కేతు గ్రహ గోచార ప్రభావం వలన కుటుంబంలో జరగాల్సిన శుభకార్యాలు వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. అలాగే భార్య భర్తల మధ్య గొడవలు మొదలవుతాయి. వీటి కారణంగా కుటుంబంలో మానసిక ప్రశాంతత ఉండదు.
- వ్యక్తి గత రాశి చక్రంలో గురు గ్రహ గోచార దృష్టి శుక్ర గ్రహం మీద ఉంటె కుటుంబంలో జరగాల్సిన శభకార్యాలు జరుగుతాయి. అలాగే మానసిక ప్రశాంతత ఉంటుంది.

## ఆరోగ్యం :

- తులా రాశి మూత్రపిండాలు, గర్భాశయం విషయాలకు కారకత్వం వహిస్తుంది.
- అలాగే శుక్ర గ్రహం అండాశయ సమస్యలు, అందం మరియు ముఖం మీద మచ్చలు, లైంగిక సమర్థత, నేత్ర సంబంధ సమస్యలు విషయాలకు కారకత్వం వహిస్తుంది.
- తులారాశి శని మరియు రాహు, కేతు గ్రహాల గోచార ప్రభావంలో ఉంది. కావున గర్భంతో ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి.
- అలాగే మూత్రపిండ సమస్యలు ఉన్నవారు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ శుక్ర గ్రహానికి 12వ స్థానంతో సిగ్నిఫికేషన్స్ ఉంటె మరింత జాగ్రత్తగా ఉండాలి.
- శుక్ర గ్రహానికి సూర్య గ్రహంతో సిగ్నిఫికేషన్స్ ఉండి 2, 6,8 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉంటె నేత్ర సంబంధ వ్యాధులు ఉంటాయి.
- వ్యక్తిగత రాశి చక్రంలో బుధ, శుక్ర గ్రహాలు ఒకరి నక్షత్రంలో ఒకరు స్థితి అయిన లేదా ఈ గ్రహాలకు 2, 6 స్థానాలతో సిగ్నిఫికేషన్స్ ఉండి, కేతు గ్రహ గోచార ప్రభావంలో ఉంటె చర్మ సంబంధ వ్యాధులు లేదా ముఖం మీద మచ్చలు వస్తాయి.

## పరిహారాలు :

- ప్రతి శుక్రవారం అమ్మవారి గుడికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు శ్రీ లక్ష్మీ గాయత్రి మంత్రం జపించాలి.
- తులా రాశిలో చిత్త, స్వాతి, విశాఖ నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏద్దైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి.

- **శ్రీ లక్ష్మీ గాయత్రి -**
ఓం మహాలక్ష్మ్యేచ విద్మహే
విష్ణుప్రియాయై ధీమహి,
తన్నోలక్ష్మీః ప్రచోదయాత్.

**చిత్త గాయత్రి మంత్రం –**
ఓం మహాద్రుష్టాయై విద్మహే
ప్రజారపాయై ధీమహి
తన్నో చిత్త: ప్రచోదయాత్

- **స్వాతి,గాయత్రి మంత్రం –**
ఓం కామసారాయై విద్మహే
మహాని ష్ఠాయై ధీమహి
తన్నో స్వాతి: ప్రచోదయాత్

- **విశాఖ గాయత్రి మంత్రం –**
ఓం ఇంద్రాగ్నే స్యై విద్మహే
మహాశ్రేష్ఠాయై చ ధీమహీ
తన్నో విశాఖ: ప్రచోదయాత్

---

# 8. వృశ్చిక రాశి / లగ్నం - 2023

- **వృశ్చిక రాశి / లగ్నం - అధిపతి కుజ గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. వృచ్చిక రాశి నుండి కుంభ రాశి 4వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** వృచ్చిక రాశి నుండి మీన రాశి 5వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**వృశ్చిక రాశి నుండి 4వ స్థానం కుంభ రాశిలో శని గ్రహ గోచార స్థితి. అలాగే 5వ స్థానం మీనా రాశిలో గురు గ్రహ గోచార స్థితి. ఇక్కడ రాహు, కేతు గ్రహాల గోచార ప్రభావం వృశ్చిక రాశి మీద లేదు**

**కావున వృతి లేదా వ్యాపారం ఏదైనా సరే ధన సంపాదన చాలా బాగుంటుంది. ప్రత్యేకించి ఇంజినీర్ సంబంధిత ఉద్యగస్తులకు మరియు వ్యాపారం చేసేవారికి, అలాగే ఆధ్యాత్మిక సంబంధిత ఉద్యాగాలు మరియు వ్యాపారాలు చేసేవారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. ఈ ఆధ్యాత్మిక విషయంలో ప్రత్యేకించి జ్యోతిష్య వృత్తిలో ఉండేవారికి మంచి అభివృద్ధి ఉంటుంది, ఫైనాన్సియల్ స్టేటస్ మెరుగవుతుంది. అలాగే వ్యవసాయం చేసే వారికి 2023 సంవత్సరంలో అదృష్టాలు ఉంటాయి.**

- 9వ వృశ్చిక లగ్నానికి అధిపతి కుజ గ్రహం – కుజ గ్రహం లగ్నంలో లేదా 2వ స్థానం ధనుస్సు రాశిలో లేక 5వ స్థానం మీన రాశిలో లేదా 7వ స్థానం వృషభ రాశిలో ప్రత్యేకించి కుజ నక్షత్రంలో స్థితి లేదా 9వ స్థానం కర్కాటక రాశిలో లేదా 10వ స్థానం సింహ రాశిలో స్థితి అయి 3వ స్థానం మకరరాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు చాలా బాగుంటాయి

- అలాగే కుజ గ్రహానికి చెందిన నక్షత్రాలలో లేదా గురు గ్రహానికి చెందిన నక్షత్రాలలో స్థితి అయి 3వ స్థానం మకరరాశితో సిగ్నిఫికేసన్స్ ఉంటె ఫలితాలు ఇంకా బాగుంటాయి.
- అలాగే ప్రస్తుతము వీరికి కుజ భుక్తి నడిస్తే పలితాలు అద్భుతంగా ఉంటాయి.
- వ్యక్తిగత రాశి చక్రంలో గురు, శని గ్రహాల గోచార దృష్టి కుజ గ్రహం మీద ఫలితాలు చాలా బాగుంటాయి. అలాగే రాహు, కేతు గ్రహాల దృష్టి కుజ గ్రాహం మీద ఉంటె ఫలితాలు కాస్త ప్రతికూలంగా ఉంటాయి.
- అలాగే సంఖ్యా శాస్త్ర ప్రకారం అక్టోబర్ 20 నుండి నవంబర్ మధ్యలో జన్మించిన వారికి ఈ ఫలితాలు వర్తిస్తాయి.

## సంఖ్యా శాస్త్ర ప్రకారం

- సంఖ్యా శాస్త్ర ప్రకారం **అక్టోబర్ 24 నుండి నవంబర్ 22** మధ్యలో జన్మించిన వారికి ధన సంపాదన చాలా బాగుంటుంది. అలాగే పైన చెప్పబడిన ఫలితాలు చాలా బాగుంటాయి. మిగతా వారికి మామూలుగా ఉంటుంది.

## కుటుంబం :

- కుటుంబ విషయానికి వస్తే, కుటుంబ సమస్యలు మరియు కోర్టు కేసులు ఉన్నప్పటికీ బంధువుల నుండి సహాయం ఉంటుంది.
- విదేశాల నుండి వచ్చిన బంధువుల రాకతో ఇల్లంతా సందడిగా ఉంటుంది.
- అలాగే వివాహం కానివారికి వివాహం జరుగుతుంది. అలాగే సంతానం లేనివారికి శుభ వార్తలు వింటారు.
- ఈ రాశి వారు ప్రతి విషయాన్ని పాజిటివ్ గా తీసుకుంటే సహజంగా ఉండే కుటుంబ సమస్యల నుండి విముక్తి ఉంటుంది.

CVL AKSHARA FOUNDATION

## ఆరోగ్యం :

- వృశ్చిక రాశి జననేంద్రియాలు, లైంగిక వ్యాధులు, గర్భాశయం, మలద్వారం విషయాలకు కారకత్వం వహిస్తుంది.
- అలాగే కుజ గ్రహం రక్తం, మూత్రాశయ వ్యాధులు, నరాల బలహీనత, బీపీ, గుండెపోటు విషయాలకు కారకత్వం వహిస్తాడు.
- 2023 సంవత్సరంలో సహజంగా వచ్చే జలుబు, జ్వరాలు తప్ప ఇతర ప్రమాదకరమైన వ్యాధులు రావు. రక్తహీనత సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ మీ వ్యక్తిగత రాశి చక్రంలో ర్థము, కేతు గ్రహాల గోచార స్థితి ప్రభావంలో కుజ గ్రహం ఉంటె ఈ సమస్యలు మరింత తీవ్రంగా ఉంటాయి.
- అలాగే సూర్య, కుజ గ్రహాలు కూడా రాహు, కేతు గ్రహాల ప్రభావములో ఉంటె పైల్స్, బీపీ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.
- అలాగే కుజ, బుధ గ్రహాలు కూడా రాహు, కేతు గ్రహాల ప్రభావములో ఉంటె నరాల బలహీనత సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

## పరిహారాలు :

- ప్రతి మంగళవారం వినాయకుడి గుడికి వెళ్ళాలి. అలాగే ప్రతి రోజు శ్రీ గణేశ గాయత్రి మంత్రం జపించాలి.
- వృశ్చిక రాశిలో విశాఖ, అనురాధ, జేష్ఠ నక్షత్రాలు ఉంటాయి. మీ జన్మ నక్షత్రం ఏదైతే ఆ నక్షత్రానికి సంబంధించిన నక్షత్ర గాయత్రి మంత్రం జపించాలి.

- **శ్రీ గణేశ గాయత్రి -**
  ఓం ఏకదంష్ట్రాయ విద్మహే
  వక్రతుండాయ ధీమహి,
  తన్నోదంతిః ప్రచోదయాత్

- **విశాఖ గాయత్రి మంత్రం –**
  ఓం ఓం ఇంద్రాగ్నే స్యై విద్మహే
  మహాశ్రేష్ఠాయై చ ధీమహీ
  తన్నో విశాఖ: ప్రచోదయాత్

- **అనురాధ గాయత్రి మంత్రం –**
  ఓం మిత్రదేయాయై విద్మహే
  మహామిత్రాయ ధీమహి
  తన్నో అనూరాధా ప్రచోదయాత్

- **జేష్ఠ గాయత్రి మంత్రం –**
  ఓం జ్యేష్ఠాయై విద్మహే
  మహా జ్యేష్ఠాయై ధీమహి
  తన్నో జ్యేష్ఠా: ప్రచోదయాత్

CVL AKSHARA

---

# 9. ధనుస్సు రాశి / లగ్నం - 2023

- **ధనుస్సు రాశి / లగ్నం - అధిపతి గురు గ్రహం**
- **శని గోచరము –** జనవరి 17 రోజున కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. ధనుస్సు రాశి నుండి కుంభ రాశి 3వ స్థానము అవుతుంది
- **గురు గోచరము –** ధనుస్సు రాశి నుండి మీన రాశి 4వ స్థానం అవుతుంది.




## ధన సంపాదన :

**ధనుస్సు రాశికి 3వ స్థానం కుంభ రాశి అవుతుంది. అలాగే 4వ స్థానం మీనా రాశి అవుతుంది. అంటే ధనుస్సు రాశి ఈ గురు, శని గ్రహాల ప్రభావములో ఉంది.**

**అలాగే ధనుస్సు రాశికి 5వ స్థానం మేష రాశిలో రాహు గ్రహ గోచార స్థితి. అంటే ధనుస్సు రాశి రాహు గ్రహ ప్రభావంలో ఉంది.**

